ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశాన్ని సంపన్న దేశంగా మార్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ముంబైలోని ఐఐటిలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన కార్ – టి థెరపిని జాతికి అంకితం చేశారు.
3. కాంగ్రెస్ నేత సోనియా గాంధి, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, మరో 12 మంది ఈరోజు రాజ్యసభ ఎంపిలుగా ప్రమాణం చేశారు.
4. లోక్ సభ ఎన్నికలకు సిపిఎం ఈరోజు తమ మ్యానిఫేస్టో విడుదల చేసింది.

**REV. PM - BIHAR RALLY**

మన దేశాన్ని సంపన్న దేశంగా మార్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోది తెలిపారు. బీహార్ లోని జముయే ర్యాలీలో నేరంద్రమోదీ ప్రసంగిస్తూ... చంద్ర మండలం దక్షిణ ధృవం మీద ఉపగ్రహం దింపిన మొదటి దేశంగా మన దేశం ఖ్యాతికెక్కిందని అన్నారు. అలాగే ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్నారు. తీవ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేవారికే, రెచ్చగొట్టేవారికి మన దేశం తగిన బుద్ధి చెబుతుందన్నారు. రైతులలో త్యాగాల కోసం భూమి రాసిమని అడిగే వారు బీహార్ లో యువతకు ఏమి సహాయం అందించారని అన్నారు.

NSD

PRESIDENT:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ముంబైలోని ఐఐటిలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన కార్ – టి థెరపిని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... చౌకైన అందరికి అందుబాటులో ఉండే ఈ థెరపీ యావత్ మానవాళికి ఒక కొత్త ఆశా దీపంగా ఉందని అన్నారు. అసంఖ్యాకమైన రోగులకు కొత్త జీవితాన్ని ప్రసాదించడంలో మన దేశపు మొట్టమొదటి జెన్ థెరపి విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధుని వైద్య రక్షణ భౌగోళిక చిత్రపటంలో ఈ చికిత్స మన దేశానికి స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. కాగా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన నూతన తరం కార్ – 19, కార్ – టి థెరపీని, అకాడమియా – పరిశ్రమల భాగస్వామ్యంతో అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బయాస్, ఐఐటి ముంబై డైరెక్టర్ సుభాషిస్ చౌదరీ, టాటా స్మారక కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సుదీప్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.
NSD

సోనియాగాంధి
కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధి, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు రాజ్యసభ ఎంపిలుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారితో ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ ప్రమాణం చేయించారు. మరో 12 మంది కొత్త సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో బిజెపికి చెందిన ఆర్పిఎన్ సింగ్, జెడియూ నేత సంజయ్ కుమార్ ఝా, కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఉన్నారు.
ఎన్.ఎస్.డి

**MEA ISRAEL**

G2G ఒప్పందం ప్రకారం మొదటి బ్యాచ్ కార్మికుల బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు వెల్లడించింది. ఈ మధ్యాహ్నం కొత్త ఢిల్లీలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ... వారి భద్రతకు మన దేశం ప్రాధాన్యం ఇస్తోందని, వారికి భద్రత, రక్షణ కల్పించాలని ఇజ్రాయెల్ అధికారులను కోరి నట్టు తెలిపారు. ఇజ్రాయెల్ భారత్ మధ్య కుదిరిన మొబిలిటీ ఒప్పందంలో భాగంగా భారత కార్మికులు

ఇజ్రాయెల్‌కు వెళ్లారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణకు ముందే ఒప్పందం కుదిరింది. మరో ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఏప్రిల్ మొదటి తేదీన సిరియాలోని ఇరాన్ దౌత్య ప్రాంగణాలపై ఇజ్రాయెల్ దాడి పట్ల భారత్ ఆందోళన చెందిందని ప్రతినిధి చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్ మాదేనని చైనా చెప్పుకోవడం గురించి అడిగిన ప్రశ్నకు అధికార ప్రతినిధి సమాధానమిస్తూ, అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని అంతర్భాగమని, అలాగే కొనసాగుతుందని అన్నారు.

NSD

**LAST DATE:**

లోక్‌సభ ఎన్నికల రెండో విడత నామినేషన్ల దాఖలు గడువు ఈరోజుతో ముగిసింది. ఈ దశలో ఔటర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని మిగిలిన భాగంతో పాటు 12 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఔటర్ మణిపూర్ నియోజకవర్గంలోని కొంత భాగానికి తొలి దశలో ఎన్నికలు జ రుగుతాయి. కేరళలో 20 స్థానాలు, కర్ణాటకలో 14, రాజస్థాన్‌లో 13, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఎనిమిది సీట్లు , మధ్యప్రదేశ్‌లో ఏడు , అస్సాం, బీహార్‌లో ఐదేసి స్థానాలు, పశ్చిమ బెంగాల్ , ఛత్తీస్‌గఢ్‌లో మూడేసి సీట్లు , మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌లలో ఒక్కో స్థానానికి రెండో దశలో ఎన్నికలు జరు గుతాయి. ఈ రెండవ విడత పోలింగ్ ఏప్రిల్ 26న జరు గుతుంది. జమ్మూ కాశ్మీర్ మినహా అన్ని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలలో నామినేషన్ల పరిశీలన రేపు జరుగుతుంది. జమ్మూ కాశ్మీర్‌లో ఎల్లుండి జరగుతుంది.

**NSD**

BJP MANIFESTO MEETING:

భారతీయ జనతా పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో సమావేశం ఈరోజు కొత్త ఢిల్లీలో జరుగుతోంది. రానున్న లోక్ సభ ఎన్నికలకు పార్టీ మ్యానిఫెస్టోను ఈ కమిటీ ఖరారు చేస్తుంది. బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో 27 మంది సభ్యుల కమిటీ

సమావేశం కావడం ఇది రెండవసారి. పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్, కిరణ్ రిజీజు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

NSD

CPIM MANIFESTO:
అత్యంత ధనవంతులపై పన్ను, సాధారణ సంపద పన్నుపై చట్టం, వారసత్వ సంపద పన్ను, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్, ఎన్నికలకు ప్రభుత్వ నిధులు కేటాయింపు, రాజకీయ పార్టీలకు కార్పోరేట్ సంస్థల నిధులపై నిషేధం, మొదలైనవి లోక్ సభ ఎన్నికలకు సిపిఎం ఈరోజు విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ముఖ్యాంశాలుగా ఉన్నాయి. పనిచేసే హక్కును రాజ్యాంగ హక్కుగా మార్చడానికి తమ పార్టీ కట్టుబడి వుందని సిపిఎం తమ మ్యానిఫెస్టోలో పేర్కొంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, అక్రమ ద్రవ్య తరలింపు నిరోధక చట్టాలను రద్దు చేస్తామని పార్టీ హామి ఇచ్చింది. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారత్, బృందా కారత్, నిలోత్పల్ బసు, తపన్ సేన్, తదితరులు ఈరోజు కొత్త ఢిల్లీలో ఈ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతారామ్ ఏచూరి మాట్లాడుతూ... తమ పార్టీ ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.
NSD

## RUSSIA-NATO 75
రష్యా, నాటో సంబంధాలు క్షీణిస్తున్నాయని అయితే నాటో దేశాలతో ఘర్షణ పడాలని మాస్కో భావించడం లేదని ఆ దేశ ఉప విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ గ్రుస్కో అన్నారు. నాటో 75వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని రష్యా అధికార వార్తా సంస్థ రియా తెలిపింది. నాటోతో రష్యా సంబంధాలు మరింత క్షీణించే అవకాశం ఉందని మాస్కో, నాటో మిత్ర దేశాలతో చర్చల మార్గాలను అమెరికా, నాటో ప్రధాన కార్యాలయం సంక్లిష్ట పరిస్థితికి తీసుకు వచ్చాయని చెప్పారు. నాటో విస్తరణ రష్యాకు సమీపంగా రాకుండా నిషేధించేందుకు రష్యా

దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనదైన రీతిలో 2022లో ఉక్రెయిన్ లో ప్రత్యేక సైనిక చర్య చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ యుద్ధం నాటో కూటమికి ఆగ్రహం తెప్పించింది. ఫలితంగా ఫిన్ లాండ్, స్వీడన్ తో సహా 32 దేశాలకు సభ్యత్వం కల్పించింది. రష్యా దురాక్రమణ నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఉక్రెయిన్ కు సహాయం చేస్తున్నామని నాటో చెబుతోంది. కాగా, ఉక్రెయిన్ కు ఆధునిక ఆయుధాలు, సైనిక శిక్షణ, గూఢచర్య సహాయాన్ని నాటో అందిస్తున్న సంగతి తెలిసిందే.

NSD

## DELHI COURT-KAVITHA

మద్యం పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకురాలు కె. కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు ఈరోజు ఉత్తర్వులను రిజర్వ్ చేసింది. సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా సోమవారం ఉత్తర్వులు వెలువరించనున్నారు. కవితకు ఏప్రిల్ 9వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.

NSD

**FAKE MESSAGE:**

ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయడానికి వీలు లేదంటూ సామాజిక మాధ్యమాలలో, వాట్సాప్ ద్వారా ప్రచారంలోకి వస్తున్న తప్పుడు సందేశాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సూచించింది. ఎన్నికల విధి నిర్వహణలో ఉండే, అర్హులైన ఉద్యోగులు నిర్దేశిత ఓటర్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొంది. నకిలీ సందేశాలు, తప్పుదారి పట్టించే సందేశాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువంటి వాటిని పట్టించుకోవద్దని ఎన్నికల కమిషన్ సూచించింది.

**NSD**

## REV. PM - BIHAR RALLY